# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | సెలవయింది | గంధం యాజ్ఞవల్క్యశర్మ | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 2. | అమెరికా బేతాళుడి కథలు | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 3. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 4. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 5. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 6. | నేలమీది నక్షత్రాలు | ఎలక్ట్రాన్ | . . . | రు. 66-00 | రు. 55-00 |
| 7. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 8. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 9. | కథామహల్ - 2000 | 25 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 10. | గునుపూడి కథలు | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 11. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 12. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 13. | అనాదీ - అనంతం (దీర్ఘకవిత) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 10-00 | రు. 8-00 |
| 14. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 15. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 16. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 17. | నాటక దర్పణం | డా॥ డి.యస్.యన్. మూర్తి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 18. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 19. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 20. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 22. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 23. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 24. | జనారణ్యం *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 25. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 26. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 27. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 28. | శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల | పాలెపు బుచ్చిరాజు | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 29. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 30. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 31. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 32. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 33. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 34. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 35. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P.** పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# అదృశ్యమైన నీడలు


డా. సి. నారాయణరెడ్డి



దట్టంగా పరుచుకున్న నీడలు
చెట్ల మొదళ్లలోకెళ్లి దాక్కుంటున్నాయి.
ఆశ్రయించిన జీవులను
తమ ఒడిలోకి తీసుకుని లాలించే
చల్లని తల్లులు కదా నీడలు.
ఇంతలోనే ఏం జరిగింది
ఎందుకలా ఆకస్మికంగా దాక్కుంటున్నాయి.
పక్కనున్న పొదల్లో పొంచిన కుత్సితమతులు
తమవైపు ఎక్కు పెట్టిన తుపాకులను చూశాయవి.
ఆశ్రయదాతలను కూడా నిర్దాక్షిణ్యంగా కాల్చే సే
ఆధునిక రాక్షసులుంటారు సుమా అని -
వీచేగాలి హెచ్చరించిపోయింది.
ఏం చేసేది?
కాసేపు కలతపడ్డాయి నీడలు
అంతలోనే తేరుకున్నాయి
తమను కాల్చినా పేల్చినా దిగుల్లేదు
**కానీ -**
తమ దాపున సేద తీర్చుకునే అమాయకులు
ఆ హంతకుల కాల్పులకు బలైపోతే-
అమ్మో!
అవి గజగజ వణికిపోయాయి
“మా ఉనికి వల్ల నిరపరాధులు బలికావడమా?
భరించలేం
మేమే వెళ్లిపోతాం
మాకు రూపమిచ్చిన చెట్ల మూలాల్లో
కలిసిపోతాం కరిగిపోతాం”
అలా అంటూ అంటూ
అదృశ్యమై పోయాయి ఆ నీడలు
దయాగుణం
చెట్టంత ఎదిగిన మహనీయులకే కాదు
నీడల్లా ఒదిగిన
సామాన్యులకు కూడా వుంటుంది మరి!

# ఆనవాళ్ళు... జ్ఞాపకాలు

'కిరణ్ ప్రభ'



ప్రయాణం చేస్తుంటాం....
కాలి నడకనో, రిక్షాలోనో, బస్సులోనో...
రైల్లోనో, విమానంలోనో.....
'బావున్నారా?' అన్న ఓ స్నేహం,
'మీదేవూరు?' అని కుశలమడిగిన ఓ పరిచయం,
'ఎంత అద్భుతం' అనిపించిన ఓ దృశ్యం,
మనతో నడిచొస్తుంది....!
పుస్తకం చదువుతుంటాం...
పద్యమో, గేయమో, కవితో....
కథో, నవలో, వ్యాసమో...
అంతరాల్ని నిలదీసే ఓ వాక్యం,
ఆలోచనల్లోకి విసిరేసే ఓ భావం,
కొత్త లోకాన్ని చూపించే కల్పనా చాతుర్యం,
మదిలో కొలువుండిపోతుంది...!
సంగీతం వింటుంటాం...
లలిత గీతమో, సినీ సంగీతమో...
కీర్తనో, శాస్త్రీయ గానమో...
పూదోటని ప్రసవించే ఓ పల్లవి,
పరిసరాల్ని మరపించే ఓ చరణం,
కాలాన్ని కట్టిపడేసే ఓ రాగం,
మనల్ని వెంటాడుతుంటుంది...!!
ప్రయాణాలూ, పుస్తకాలూ, పాటలూ...
పరిచయాలూ, స్నేహాలూ, సందర్భాలూ...
ఆనవాళ్ళూ, జ్ఞాపకాలూ, తీపి గురుతులూ....
**ఇవన్నీ....**
కాలం - బ్రతుకు పుస్తకంలో చేసే సంతకాలు...!!

సంపుటి : 3
సంచిక : 10
జనవరి: 2004

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల :
రూ. 20/-

ముఖచిత్రం : **సంక్రాంతి సంబరం** చిత్రకారుడు : **కరుణాకర్**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ):27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

తెల్లబోయిన వీలునామా - అవసరాల రామకృష్ణారావు ... 6
కోడె వయసు వాడు - శ్రీవిరించి ... 9
ఊంగ్ గాడి(డీ) కథ - వంగూరి చిట్టెన్ రాజు ... 13
Thus we Fought (అను) మా రెండవ యుద్ధ రుణం - కాశీభట్ల వేణుగోపాల్ ... 19
అంతం కాదిది ఆరంభం - సీతాసత్య ... 22
ఇద్దరు యతీశ్వరులు- ఘండికోట బ్రహ్మాజీరావు ... 29
శంఖారావం - తురగా జయశ్యామల ... 33
ఉలిపి కట్టెలు - గిడుగు రాజేశ్వరరావు ... 38
శృతి - అరుణ నిష్ఠల ... 46
'గొప్ప' కథ - ఇచ్ఛాపురపు రామచంద్రం ... 53
మనం ఎంతైనా భారతీయలమేమో! - శ్రీసుభా ... 57
ప్రశ్న కొడవలి - నెమలూరి భాస్కరరావు ... 62
ది ఇండియన్ - ఆరె పద్మజాచౌదరి ... 67
సంస్కారబంధం - ముదిగంటి సుజాతారెడ్డి ... 72
శిథిల శిల్పాలు - సలీం ... 77
ఇక్ష్వాకుల కాలం - పాలెపు బుచ్చిరాజు ... 81
లగ్నబలం - ఎలక్ట్రాన్ ... 85
విశాలాక్షి రిటైరయ్యింది - పట్టిసపు రాధామహాలక్ష్మి ... 90
చార్మినార్ కబుర్లు - యామిజాల రాజీవ ... 97

## కవితాలంకారికులు

సి. నారాయణరెడ్డి ... 2
కిరణ్‌ప్రభ ...99

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు


త్వరలో ప్రారంభం!

# "ఇంత రక్తపాతం ఎందుకు?"

(సీరియల్ నవల)

బెంగాలీ : సమరేశ్ మజుమ్‌దార్; తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్
రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***



**76**వ 'తెలుగు వెలుగు' వ్యాస రచయిత గురించి ఆరా తీస్తూ గత సంచికలో వ్రాసిన దానికి ఫలితం దక్కింది. 'రచన' చందాదారులైన విజయనగరం వాస్తవ్యులు డా. యస్. ప్రభాకరరావుగారు అది చూడగానే శ్రీ ఎం.వి. రామస్వామిగారికి ఆ వివరం తెలియపర్చడం, ఆయన ఫోన్ చేసి మాట్లాడ్డం – పత్రిక విడుదలయిన వారం రోజుల లోపలే – చకచకా జరిగిపోయింది. మా కోరిక ప్రకారం శ్రీ రామస్వామిగారు ఆ వ్యాస రచనకు దారి తీసిన కథా కమామీషూ, 'ఆంధ్రపత్రిక' వారి నుండి తామందుకున్న సమాచార వివరాలు అందజేస్తామన్నారు. ఆ విశేషాలు వచ్చే సంచికలో ప్రచురించగలమను కుంటున్నాము.

❀❀❀



**కా**ర్టూన్ల పోటీకి కార్టూనిస్టులందరూ మెల్ల మెల్లగా సమాయత్తమవుతున్నారని అందుతున్న కార్టూన్లను బట్టి విశదమవుతోంది. 'ఉగాది' సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్టూన్ల పోటీకి ఓ కార్టూనిస్టు 'ఉగాది కార్టూన్లు' పంపారు. మరొకరు 'సంక్రాంతి కార్టూన్లు' పంపారు. అవి పంపడం నిషిద్ధం కాదు. విషయం నిర్దేశింపబడని పోటీ ఇది. విషయం ఏదయినా స్థాయిగల కార్టూన్ల కోసం ఎదురు చూస్తున్నాం.

❀❀❀

**ఇది కథల ప్రత్యేక సంచిక**

**కొ**న్ని సాంకేతికపరమైన సమస్యల దృష్ట్యా ఈ సంచికను కథల ప్రత్యేక సంచికగా రూపొందించడం జరిగింది. వచ్చే సంచిక నుంచీ అన్ని శీర్షికలూ, సీరియల్ రచనలు మొ॥ యధాతథం!



**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

జనవరి 2004

100 పేజీలు

రు. 20/-

US $ 6

ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక

# రచన

ఇంటింటిపత్రిక

